## "లోకమందలి మంచిచెడ్డలు లోకు లెరుగుదురా?"

**ఊళ్ళో అడుగుపెట్టాడు. కనిపించినవన్నీ కొత్త ముఖాలే. కొందరు వెంకటసుబ్బయ్యను ఎగాదిగా చూశారు. వాళ్ళలో కొందరిని మాత్రం పోల్చుకోగలిగాడు.**

తాను చూసినప్పుడు వాళ్ళు చిన్నవాళ్ళు. అప్పుడే పెరిగి పెద్దవారయ్యారు, ఒక కొత్త తరం తయారయింది. చెరువులోకి వెళ్ళి కాళ్ళు కడుక్కొన్నాడు. తన తరం వాళ్ళెవరూ ఇంకా కనిపించలేదు. వాళ్ళు ఏమయ్యారా, అని మథనపడసాగాడు.

పెద్ద కథ

# లోకం ఎంత మంచిది

చల్లా రాధాకృష్ణశర్మ

ఊరుమాత్రం మునుపటి ఊరుగానే ఉంది. నాలుగైదు పెంకుటిళ్ళూ, ఒకటి రెండు మేడలూ లేచాయి, అంతే. మునుపటి మట్టిరోడ్డు చెక్కు చెదరకుండా అలాగే ఉన్నది. మనుషుల బుద్ధులు రోజు రోజుకీ మారుతున్నా, ఇది మాత్రం మారకుండా ఎప్పటిలా నిలిచి వుందనుకున్నాడు.

చెరువు దగ్గరినుంచి స్వగృహానికి దారి తీశాడు వెంకటసుబ్బయ్య. తన వంక ఇద్దరు ముగ్గురు యువకులు ఎగాదిగా చూస్తూ పలకరించకుండానే వెళ్ళిపోవడం ఆయనకు బాధగా తోచింది. ఎవ్వరూ తనను పలకరించలేదే? పట్టణం గాలి ఇక్కడికి కూడా సోకిందా ఏమిటి? అనుకున్నాడు. పాత రోజుల్లో కనుక ఒక కొత్త మనిషి ఊళ్ళోకి వస్తే, అతడిని ఎన్నో అడిగే వాళ్ళు చివరికి ఆ కొత్త మనిషి కాస్తా దూరపు చుట్టంగా తేలిపోయేవాడు. అంతా బీరకాయ పీచు ఇప్పుడు తనను ఎవరూ "మనదే ఊరండీ?" అని అడిగిన వాళ్ళే లేరు. ఎంత చిత్రం! క్షణక్షణానికి మార్పులకు లోనవుతున్న ఈ ప్రపంచంతో పాటు తన ఊరు కూడా మారిపోయింది కాబోలు! తల వంచుకుని వెడుతున్నాడు వెంకటసుబ్బయ్య. ఉన్నట్టుండి వెనకనుంచి "ఏం బాబూ. ఇప్పుడేనా రావడం?" అని ఒక కంఠం వినిపించింది.

వెంకటసుబ్బయ్య వెనక్కు తిరిగి చూశాడు. రాములు! తన తండ్రి వ్యవసాయం చేసిన రోజుల్లో పెద్ద పాలేరుగా వున్న రాములే ఇప్పుడు తనను ఏం బాబూ అంటూ పలకరించాడు. రాములు తనకన్నా రెండేళ్ళు పెద్ద. నల్లరాయిలా ఉన్నాడు. అతని మాటల్లో ఎంత మంచితనం! ఎంత మర్యాద!

"ఏం రాములూ, కులాసా?"

"అదే కులాసా బాబూ.... పల్లెటూర్లో ఏం కులాసాలెండి."

రాములు చెప్పిన జవాబుని వెంకటసుబ్బయ్య వినిపించుకోలేదు

రాములనగానే ఆ గ్రామ చరిత్రలోని ఒక అధ్యాయం గుర్తుకు వచ్చింది వెంకటసుబ్బయ్యకు. రాములు ఎంత కండపుష్టి గలవాడని! అమాంతంగా ధాన్యం బస్తాను పైకి ఎత్తేవాడు. దేవుడి పెళ్ళికి పందిళ్ళూ, పాకలూ అన్నీ రాములు చేతి మీదుగా వెలిసేవి. రాములు తండ్రి అతనికంటె ఘనుడు వెంకటసుబ్బయ్య అనుకున్నాడు: ఈ గ్రామంలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కడూ చరిత్రను నిర్మించినవాడే కాని. వారి చరిత్రల్ని గ్రంథస్థం చేసిన చరిత్రకారులు మాత్రం లేరు.

"ఏం రాములూ, ఏమన్నావు?"

మాట తప్పిస్తూ రాములు, "ఇంకా మీరు ఉద్యోగంలోనే వున్నారా?" అడిగాడు

"రిటైరయ్యాను,"

"అయ్యారా .... మీతో ఒక మాట చెప్పాలనుందండి."

"చెప్పు రాములూ."

"సొంత వ్యవసాయం పెట్టాదుటండీ మీరైనా?"

"అందుకే వచ్చా" అన్నాడు అప్రయత్నంగా వెంకటసుబ్బయ్య.

రాములుకి వెర్రి సంబరం కలిగింది.

రాములుతో మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య స్వగృహం చేరుకున్నాడు. అందులో పొరుగూరి నుంచి వచ్చి ఆ ఊళ్ళో స్థిరపడిన ఒక ముసలి బడిపంతులు కాపురం ఉంటున్నాడు. ఇంటి చుట్టూ తిరిగి చూశాడు. గొడ్లసావిడి ఒక ప్రక్కకి ఒరిగిపోయింది. చూడడానికి అసహ్యంగా వుంది. ఊరి వాళ్ళు ఎవరి యిష్టం వచ్చినట్టు వాళ్ళు వాడుకుంటున్నారు. సావిడిని ఆనుకున్న ఖాళీ స్థలం మరీ అసహ్యంగా ఉంది.

సావిడిని చూస్తూ రాములు కంట తడి పెట్టాడు. వెంకటసుబ్బయ్య కళ్ళల్లో కూడా నీళ్ళు తిరిగాయి.

ఆ సావిట్లో పూర్వం- అంటే వెంకటసుబ్బయ్య బాల్యంలో - ఒక జత ఎడ్లు, నాలుగావులూ, మూడు గేదెలూ, అయిదారు

దూడలూ కిలకల్లాడుతూ కనిపించేవి. లంకంత యిల్లు. అయినా ఆయన తండ్రి రాత్రీ పగలూ ఆ గొడ్లసావిట్లోనే కాలక్షేపం చేసేవాడు. అదేమిటో ఆయనతత్వం అది. చిన్న పిల్లవాడిలా ఎప్పుడూ దూడలతో ఆడుకుంటూ వుండేవాడు. "ఏవిటయ్యా నీ ఖర్మ ఎప్పుడూ సావిట్లోనే పడుంటావు?" అని ఎవరైనా నవ్వుతూ అడిగినా అందుకు తపీమని ఆయన బదులు చెప్పేవాడు "అలా అంటావేమిటయ్యా మనకు కావలసింది పాడి పంటలు. పంట

రాములులో కనిపించే ఆ కృతజ్ఞతా భావం తనలో లవలేశమైనా లేదు. జీతం రాళ్ళ కోసం తాను ఉద్యోగం చేశాడు. పొట్ట కూటి కోసం రాములూ పని చేశాడు. అయితే రాములు ఎంత మంచివాడని! ఎంత కృతజ్ఞుడు. తనలా కృతఘ్నుడు కాడు. ఒక్క రాములు చాలు గ్రామం బాగుపడడానికి. జీతం కోసం పనిచేసినా, అందులో నిజాయితీ వుండాలి; కృతజ్ఞతా భావం వుండాలి. తన గత జీవితంమీద అసహ్యం కలిగింది వెంకట సుబ్బయ్యకు. అక్కడ మరె

వెళ్ళదోస్తున్నా బాబూ" అన్నాడు రాములు నీరసంగా.

వెంకట సుబ్బయ్య ఆశ్చర్యపడ్డాడు.


"ఏం, ఇప్పుడు ఎవ్వరి పొలం కౌలుకి చెయ్యడం లేదా?"

"లేదు బాబూ".

"పోనీ ఏవన్నా సంపాదించావా మరి?"

"మా అయ్య ఇచ్చిపోయిన ఆ ఒక్క యెకరం ఉంది. అంతకు మించి..."

"అయితే యిన్నాళ్ళూ ఏం చేసినట్టు



యిచ్చేది భూలక్ష్మి అయితే, పాడి యిచ్చేది ఈ గొడ్లసావిడి. పొలం ఎంత ముఖ్యమో, ఈసావిడీ నా కంత ముఖ్యం."

ఈ విషయాన్ని చెప్పలేక చెప్పాడు రాములు. చెపుతున్నంత సేపూ అతని కళ్ళు నీటి బుంగలయినాయి. గొంతు బొంగురు పోయింది.

రాముల్ని చూసేకొద్దీ మరో విషయం గుర్తుకు వచ్చింది వెంకటసుబ్బయ్యకు. తాను ముప్పయి సంవత్సరాలు ఒకచోట ఉద్యోగం చేశాడు ఉద్యోగంచేసి కొద్దిగానో గొప్పగానో ఆర్జించాడు కూడా. కాని

వ్వరూ లేరు. అమాంతంగా రాముల్ని కౌగిలించుకుని "ఎంత మంచివాడివి నువ్వు" అన్నాడు.

రాములుకేమీ అర్థం కాలేదు. తికమకపడ్డాడు వెంకట సుబ్బయ్యను అదోలా చూడసాగాడు.

కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

"రాములూ, ఇప్పుడు ఎంత పొలం చేస్తున్నావు?"

"కూలి నాలి చేసుకుంటూ కాలం

"ఏం చెయ్యకేం బాబూ- రెక్కలు ముక్కలు చేసుకున్నా. నాలుగెకరాలు కౌలుకి తీసుకుని వ్యవసాయం చేశా. లాభించిందనుకోండి. అబద్ధం ఎందుకు చెప్పాలి గంపెడు సంసారం."

"అన్నట్టు అడగడం మరిచిపోయా. ఎంతమంది పిల్లలిప్పుడు?"

రాములు గద్గదకంఠుడయ్యాడు.

"మొదటి సంబంధానికి నలుగురు...."

"ఆఁ సుబ్బులు పోయిందా! పోయి ఎన్నాళ్ళయింది రాములూ!"


నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖ లాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

**డా॥ డి. మార్కండేయులు**
ఆయుర్వేద భిషక్,
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్డు, గుడివాడ. 521301
ఫోన్స్. 522 & 540

**ప్రఖ్యాతి చెందిన!**
**ఖటావ్ మిల్లు వారి**
★100% పాలియస్టర్ చీరలు.
★ఫుల్ వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ...వగైరాలకు
**విజయ షో రూమ్**
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ........ విజయవాడ - 2.

**దైవసృష్టి టైలర్ పుస్తకాలు**

కలలో దేవుడు నేర్పినది జాకెట్ల రకాలు 100 బెల్ ప్యాంట్, శ్లాకులు 80 షర్టు వగైరా కటింగ్ 3 వేల బొమ్మల్తో 360 ప్లాన్సు 400 పేజీలు రు. 40/- ప్రజలు పత్రికా ప్రశంస లందిన 35 రకాలు స్వయంగా కత్తిరించి కుట్టేది 424 పేజీలు 500 బొమ్మలు రు. 25/- తెలుగు. అడ్వాన్సుగా రు. 5/- పంపాలి.
జి. పున్నారావు చౌదరి, రచయిత,
మోపర్రు, తెనాలి తాలూకా 522 312.

"అప్పుడే దగ్గర దగ్గర పదేళ్ళు కావస్తోంది బాబూ.... దానికేం లెండి, అదృష్టవంతురాలు."

"రూపాయంత కుంకుమబొట్టూ, అదీను ఎంత మంచిది."

"కష్టమో. సుఖమో అంతా దాంతోనే అయిపోయిందండీ.. పిల్ల లుండగా మళ్ళీ పెళ్ళి చేసుకోడం మంచిది కాదండి."

తాను మళ్ళీ పెళ్ళి చేసుకోనందుకు వెంకటసుబ్బయ్య సంతోషించాడు.

"ఏదో లెండి, మా సంసారం గొడవలూ మేమూ. ఇప్పుడేం చేస్తున్నారండి మీ అబ్బాయిలు?" అడిగాడు రాములు తెచ్చిపెట్టుకున్న ఉత్సాహంతో.

"ఆఁ, ఏముంది? నా లాగే వాళ్ళూ రెక్కలు అమ్ముకుంటున్నారు. వ్యవసాయమంటే మండిపడుతున్నారు. పిదపకాలం. వట్టి పాడు బుద్ధులూ వాళ్ళూను." వినుకున్నాడు వెంకట సుబ్బయ్య.

రాములు అన్నాడు "ఇప్పుడు మా అబ్బాయిలుకూడా పొలం చెయ్యడానికి యిష్టపడ్డంలేదండి."

"నిజంగానా రాములూ?"

"అవును బాబూ. రోజులు మారిపోయాయి గదండీ. ఆ రోజుల్లో పొలం అమ్మకోడమంటే తల కొట్టేసినట్టుగా వుండేది. మరి యిప్పుడు చూడండి.... మన ఊళ్ళోనే .... మీలాంటివాళ్ళు ఒకరిద్దరుతప్ప మిగిలినవాళ్ళంతా పొలాలు అమ్ముకుని పట్టణాలు చేరుకున్నారు."

వెంకటసుబ్బయ్య మనస్సులో పిడుగు పడ్డట్లయింది.

"ఇంతకూ అమ్ముకుంది ఎవరెవరూ?"

"సుబ్బయ్యగారు, శాస్త్రుల్లుగారు, రాఘవయ్యగారు."

"వీళ్ళకేం వచ్చిందని పొలం అమ్ముకోడానికి. ఎటువంటి భూములనుకున్నావు సుబ్బయ్యగారివి? మా నాన్న అనేవాడు. బంగారం పండే భూములని. ఆ శాస్త్రులుగారికేం వచ్చిందని? పొద్దున్నే చెరువులో స్నానంచేసి మర్రి చెట్టుకింద కూర్చుని హాయిగా జపం చేసుకునేవాడు."

"అవన్నీ పాత రోజులండీ. శాస్త్రుల్లుగారికేమో ఊరు విడిచిపెట్టి వెళ్ళాలని లేదు. పాతకాలపు బ్రాహ్మడు. కాని చదువుకున్న కొడుకులూ, కోడళ్ళూ ఈ బురద వూళ్ళో వుంటారుటండీ, మీ పిచ్చికాకపోతేను."

"పొలం అమ్ముకుని ఏం చేస్తున్నట్టు?"

"ఏలూర్లో గుడ్డల కొట్టు పెట్టినట్టు వినికిడి."

"ఎటువంటివాళ్ళు చివరికెలా మారిపోయారు!" నిట్టూర్పు విడిచాడు వెంకట

## పుట్టినరోజు

తుఫాను వేట ప్రారంభించింది
నురుగులు కక్కుకుంటూ
తీరంవైపు పరుగెత్తిన అలను
దప్పిగొన్న ఇసుకతిన్నె ఎడారి
కబళించింది
ఒడ్డుమీది ముసలిచెట్టు రాబందుల్ని
చూడగానే
చిన్నారి చిగురుల్ని పండుటాకులతో
కప్పేసింది
చెమట పట్టిన మేఘం
ఆకాశహర్మ్యపు కిటికీలోకి
మాయమైంది
గజగజలాడిపోతున్న మెరుపులు
ఆకాశపు గుండె పగుళ్ళలో
తల దాచుకుంటున్నాయి
గుడిసెల్లో అప్పుడేపుట్టిన దీపాలను
ఆర్పేసి
పుట్టిన రోజు జరుపుకుంది
తుఫాను.
(నవంబరు 19 తుఫాను దృష్టిలో వుంచుకుని)

—అమ్మంగి వేణుగోపాల్

సుబ్బయ్య. ఏదో ఆలోచనలో మునిగిపోయాడు.

ఆ తర్వాత రాములు అన్నాడు.

"రాఘవయ్యగా రెటువంటివారో మీకు తెలుసుగా?"

"తెలీకపోవడమేమిటి! కొండంత మనిషి. ఏం చేస్తున్నాడిప్పుడు?"

"ఎందుకులెండి పాపం— ఆ మహారాజుకి ముసలితనంలో గొప్ప చిక్కులు వచ్చిపడ్డాయండి."

"రామ రామ"

వెంకటసుబ్బయ్య మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. రాములు చెప్పడం మొదలు పెట్టాడు.

"రాఘవయ్యగారికి ఇద్దరు కొడుకులూ. ఒక కూతురూను. కొడుకు లేమో పొలం చెయ్యడానికి ఇష్టపడలేదు. చివరికి ఎవరి భాగాలు వాళ్ళు పంచుకున్నారు. పెద్దాయనేమో ఏదో సినిమా కంపెనీలో చేరాడట.

చిన్నాయన కలప వ్యాపారం చేస్తున్నాడు పట్టణంలో."

"అది సరే. రాఘవయ్యగారిప్పుడు ఏం చేస్తున్నట్టు?" వెంకటసుబ్బయ్య మాటలో అసహనం కనిపించింది.

"భాగాలు పంచుకున్న తర్వాత, కొన్నాళ్ళపాటు ఆయన పెద్ద కొడుకు దగ్గరే మకాం పెట్టాడు. ఎందుకో అక్కడ వ్యవహారం బెడిసినట్టుంది. విసుగెత్తి ఇప్పుడాయన కూతురుగారి దగ్గర వుంటున్నట్టు విన్నా. ఎవరో అనుకుంటూ వుంటే...."

వెంకటసుబ్బయ్య నిట్టూర్పు విడిచాడు.

"ఏమిటో వింటుంటే అంతా కథలా వుంది. కాకపోతే ఏమిటిదంతా? రాఘవయ్యగారెటువంటి మనిషని! సింహంలా వుండేవాడు. నాకింకా బాగా గుర్తు. చెరువుగట్టున నుంచుని 'ఎవర్రా అక్కడ?' అంటే చాలు మేమంతా గజగజ వణికిపోయేవాళ్ళం. పైకి ఎంత దర్పంగా కనిపించేవాడో- లోపల అంత మంచివాడు. చివరికి అటువంటాయన ఒకళ్ళ పంచన తల దాచుకోవలసివచ్చింది— పాపం!" అన్నాడు.

"ఆయన్ని చూస్తే జాలేస్తుందనుకోండి. కాని....ఒక విధంగా చూస్తే శాస్తుల్లుగారూ, రాఘవయ్యగారూ చేసిన పనే మంచిదని తోస్తోందండి...." నీళ్ళు నములుతూ చెప్పాడు రాములు.

కోపంగా అడిగాడు వెంకట సుబ్బయ్య.

"సొంత వూళ్ళో బంగారంలాంటి భూమి నమ్ముకుని పట్టణం చేరడం మంచిదంటావా నువ్వు?"

తన మాటలు వెంకటసుబ్బయ్యకు నచ్చలేదనీ, ఆయనకు కోపం వచ్చిందనీ గ్రహించాడు రాములు. మౌనం వహించి తల వంచుకున్నాడు.

"ఏం రాములూ మధ్యలోనే ఆపేశావు."

రాములు తల పైకెత్తి చూశాడు. వెంకట సుబ్బయ్యకింకా కోపం తగ్గలేదు. అయినా కొంచెం ధైర్యం తెచ్చుకుని "పొలం అమ్మకోడం మంచిది కాదనుకోండి...." అంటూ చెప్పడం మొదలు పెట్టాడు.

"ఊఁ.... అలా అను."

"కాని కన్న కొడుకులు కలిసిరానప్పుడు ఎందుకండీ ముసలితనంలో సొంత వ్యవసాయం పెట్టడం? అదీకాక ఈ రోజుల్లో సన్నకారు రైతులకు అంతగా లాభించడం లేదండి" అన్నాడు రాములు ధైర్యంచేసి.

వెంకటసుబ్బయ్య ఏమీ మాట్లాడక పోవడంతో రాములుకి మరింత ధైర్యం వచ్చింది.

"ఇంతకాలం మీరు పట్టణంలో వున్నారు కాబట్టి. పల్లెటూరి సంగతులు మీకు సరిగ్గా తెలిసివుండవు. పల్లెటూర్లో పాలూ, పెరుగూ అమ్మకోడం మీ రెరుగున్నారా? ఇప్పుడు చూడండి అంతా మారిపోయింది. నాలుక పీక్కున్నా ఇక్కడ తవ్వెడు పాలైనా దొరకవు. తెల్లవారే సరికల్లా పల్లెటూళ్ళలోని పాలూ, పెరుగూ పట్టణాలకు చేరుకుంటున్నాయి. ఆసాములు మాత్రం ఏం చేస్తారులెండి. సంసారాలు గడవద్దూ? డబ్బు కావాలి. రోజురోజుకి ఖర్చులేమో పెరిగిపోతున్నాయి. ధరలేమో మండిపోతున్నాయి. సంసారాలా ఎక్కువవుతున్నాయి. పొలంలో బలం తక్కువవుతోంది ఆ యేటి కాయేడు...."

రాములు చెపుతున్న మాటల్ని వినలేకపోయాడు వెంకటసుబ్బయ్య. ఇన్నాళ్ళూ తన మనస్సులో మసులుతూవున్న పల్లెటూరికీ, రాములు వర్ణిస్తున్న పల్లెటూరికీ భేదం కొట్టవచ్చినట్టు కనిపిస్తోంది. పల్లెటూరి ప్రశాంత వాతావరణంలో తన జీవితశేషాన్ని గడపాలనుకున్నాడు. పల్లెటూరి ప్రకృతి రామణీయకాన్ని పరిశీలిస్తూ పల్లెటూరి పాడిపంటల్ని చవిచూస్తూ, కల్లాకపటం యెరగని పల్లెటూరివారితో కలిసిమెలిసి పల్లెటూరివాడిలా కాలం గడపాలనుకున్న వెంకట సుబ్బయ్య కొండంత ఆశతో వచ్చాడు స్వగ్రామానికి. రాములు చెప్పిన మాటలు విన్న తర్వాత ఆయన్ని నిరుత్సాహం ఆవహించింది.

రాములు యింకా ఏమిటో చెపుతూనే వున్నాడు. ఉన్నటుండి ఆయన "రాములూ" అన్నాడు.

"ఏం బాబూ" అన్నాడు అమాయకంగా.

"వీటికేంగాని యివి చిల్లరవిషయాలు. సొంత వ్యవసాయం లాభించడం లేదన్నావు, సొంతంగా చేసుకుంటే బంగారం పండించవచ్చుగా...."

"పండించవచ్చనుకోండి"

"ఏదో సందేహిస్తున్నావు, చెప్పు. నేనేమీ అనుకోనులే."

"తీరిగ్గా తర్వాత చెపుతాలెండి. ముందు మీరు భోజనం చేసిరండి. మీకోసం వాళ్ళు కాసుక్కూచున్నట్టున్నారు."

రాములు మాట పూర్తి చేసేంతలోపల పదేళ్ళ అమ్మాయి అక్కడికి వచ్చి "మా తాతయ్య మిమ్మల్ని పిలుస్తున్నారండి" అన్నది.


లేవలేక లేవలేక భోజనానికి లేచివెళ్ళాడు వెంకట సుబ్బయ్య. రాములు తన గుడిసెకు దారితీశాడు.

భోజనానంతరం కొంచెంసేపు నడుము వాల్చాడు వెంకటసుబ్బయ్య. మంచి నిద్ర పట్టింది.

నిద్ర లేచి ముఖం కడుక్కుని వీధి వాకిట వున్న కుక్కి మంచంమీద కూర్చున్నాడు. మళ్ళీ ఆయన మనస్సు రకరకాల ఆలోచనల్లో పడింది.

సాయంకాలమయింది. సజ్జనుని హృదయంలా నిర్మలంగా వున్నది ఆకాశం. బారులు తీరి పయనిస్తున్నాయి పక్షులు. చెరువు మీదగా తేలివస్తోంది చల్లని పిల్లగాలి. వీణానాదంలోని మాధుర్యాన్నీ, శరత్ జ్యోత్స్నలోని చల్లదనాన్నీ, బొండు మల్లెలలోని సౌరభాన్నీ అది స్ఫురణకు తెస్తోంది. ఆ పిల్లగాలుల్ని తనివితీరా అనుభవిస్తూ తన్మయత్వం చెందాడు వెంకట సుబ్బయ్య.

ఇక ఆ కుక్కి మంచంలో కూర్చోలేకపోయాడు. చెరువు వద్దకు వెళ్ళాడు. సాధారణంగా సాయం సమయాలలో నలుగురూ చేరేది అక్కడికే. చెరువుగట్టు పల్లెటూరికి పార్కు వంటిది, పుర మందిరం వంటిది. ఏ వైపు చూసినా



తాటిచెట్లూ, గడ్డివాములూను. ప్రకృతి రామణీయకాన్ని పరికిస్తూ దివ్యానుభూతి ఏదో పొందాడు వెంకటసుబ్బయ్య. ఆ అనుభూతిని పునాదిగా చేసుకుని గాలి మేడలు కట్టుకుని తృప్తి చెందాడు. కాని రాములు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చినప్పుడల్లా ఆ మేడలు కాస్తా కూలిపోతూ వుండేవి. నవనాడులూ కుంగిపొయ్యేవి. ఎలాగో మనస్సుని కుదుటపరుచుకుని మళ్ళీ గాలిమేడలు కట్టుకునేవాడు. ఆరునూరైనా సరే, నూరు ఆరైనా సరే తాను మాత్రం తన సొంత ఊళ్ళోనే కాలం గడపాలనుకున్నాడు. తన గ్రామం, తన ఇల్లు, తన పొలం, అంతా తనదిగా కనిపిస్తోంది. అంతా తనకోసమే సృష్టించబడిందని భావించాడు. ఈ భావం అంత స్పష్టంగా ఆయన జీవితంలో అంతవరకెన్నడూ కలగలేదు.

వెంకటసుబ్బయ్య చెరువు దగరినుంచి పొలాలవైపుగా వెళ్ళాడు. కొంచెం దూరం వెళ్ళేసరికి ఒక దిబ్బ కనిపించింది. అక్కడ నలుగురు యువకులు పత్రికా పఠనంలో నిమగ్నులై వుండడం ఆయన గమనించాడు. ఎంతో సంతోషించాడు. పల్లెటూరివారు సాధారణంగా పత్రికలు చదవరనీ, బయటి ప్రపంచంతో వారికి పనిలేదనీ యితరులు చెప్పగా తాను యెన్నోసార్లు విన్నాడు. ఆ మాటలు నిజమనే ఆయనా నమ్మాడు. వెంకటసుబ్బయ్య వాళ్ళ దగ్గరికి వెళ్ళాడు. "రండి, రండి" అంటూ ఆ యువకులు ఆహ్వానించారు. అందుకెంతో సంతోషించాడు వెంకటసుబ్బయ్య.

వారిలో ఇద్దరు కళాశాల విద్యార్థులు. ఇద్దరు యస్.యస్.యల్.సి. దాకా చదివి వ్యవసాయం చేసుకుంటున్నారు. పత్రికలోని విషయాలు మొదలుకొని పరబ్రహ్మందాకా గల వివిధ రాజకీయ, సాంఘిక, నైతిక విషయాలు వాళ్ళ మాటల్లో వినిపించాయి. అవి వింటూ వెంకటసుబ్బయ్య అక్కడే కూర్చున్నాడు అక్కడినుంచి కదలాలని బుద్ధిపుట్టలేదు. పల్లెటూరుని గురించి ఆయనకున్న దురభిప్రాయాలు సనసన్నగా తొలగిపోయినాయి. అయినా ఆధునిక విజ్ఞానం ఇంకా తన గ్రామంలోకి ప్రవేశించలేదు. దాని తాలూకు లాభాలను గ్రామస్థులుకూడా అనుభవించాలి. అప్పుడే దేశం నిజంగా అభివృద్ధి చెందినట్లవుతుంది. అందుకు తాను కృషిచెయ్యాలి— అనుకున్నాడు వెంకటసుబ్బయ్య.

[సశేషం]

